


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 50 | మంగళవారం 18-02-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

**- క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలి - అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు**



**హైదరాబాద్,ఫిబ్రవరి17:**
రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్యరాకుండా చూడాలని సాగు,తాగునీటిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీచేశారు. ఎండాకాలంలో ఎక్కడా తాగు,సాగునీటి సమస్య రావొద్దని..ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఎండలు పెరిగే కొద్దీ గడ్డు పరిస్థితులు తలెత్తుతాయి..రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయికెళ్లి పరిస్థితులను అంచనా వేయాలని చెప్పారు. పంటలు ఎండిపోకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్. కొత్త రేషన్ కార్డులు జారీ, తాగు, సాగునీరు, ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.ప్రాజెక్టుల్లో నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.శ్రీశైలం,నాగార్జున సాగర్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు రేవంత్. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా చూడాలి.. దీని టెలిమెట్రీ విధానం అమలు చేయాలని ఆదేశించారు. టెలిమెట్రీ విధానానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు.రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో వెంటనే తనిఖీలు చేపట్టాలని సీఎం రేవంత్.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు చెప్పారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

**దండలు మార్చుకున్నకెసిఆర్ దంపతులు**



**గజ్వేల్,ఫిబ్రవరి17:** గజ్వేల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ పెళ్లికి హాజరైన కెసిఆర్ దంపతులకు అక్కడ అనుకోని ఘటన ఎదురయ్యింది. సోమవారం కెసిఆర్ బర్త్‌డే కావడంతో నిర్వాహకులు దండలు తెచ్చి ఇవ్వడంతో కెసిఆర్ దంపతులు పరస్పరం మార్చుకున్నారు. ఇకపోతే కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక నేతలు కేసీఆర్ ను కలవడానికి వచ్చారు. కేసీఆర్ ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ ఇవాళ ఫిబ్రవరి 17న 71వ పుట్టిన రోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.. కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

## ఢిల్లీ బీజేఎల్పీ సమవేశం 19కి వాయిదా

**సిఎం ఎంపికలో బిజెపి మల్లగుల్లాలు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17:**
ఢిల్లీ బీజేపీ శాసనసభాపక్ష సమావేశం వాయిదా పడింది. సోమవారం జరగాల్సిన బీజేఎల్పీ సమావేశాన్ని అధిష్ఠానం ఫిబ్రవరి 19 వతేదీ మంగళవారానికి వాయిదా వేసింది. దీంతో తదుపరి సిఎం ఎవరన్న విషయం మరింత ఆలస్యం కానుంది. 8ననే ఫలితాలు వచ్చినా సిఎం అభ్యర్థిని ఎంపికచేయడంలో బిజెపి మల్లగుల్లాలు పడుతోంది. సోమవారం ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరనే విషయానికి తెరపడుతుందని అంతా భావించారు. కాగా, ఢిల్లీ పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. దీంతో నూతన సీఎంపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఫిబ్రవరి 19న జరిగే సమావేశంలో బీజేఎల్పీ నేతను ఎన్నుకోనున్నారు. ఈ సమావేశంలో నూతనంగా ఎన్నికైన 48 మంది బీజేపీ ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. అలాగే కమలం పార్టీ ఎంపీలు సైతం హాజరుకానున్నారు. బీజేఎల్పీ నేత ఎన్నిక తర్వాత ఎమ్మెల్యేలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలవనున్నారు. ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్‌లను బీజేపీ అధిష్ఠానం నియమించింది. మరోవైపు ఫిబ్రవరి 20న ముఖ్యమంత్రి, మంత్రివర్గ ప్రమాణ స్వీకారానికి తేదీ సైతం ఖరారు చేసింది. కాగా, ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో పర్వేష్ వర్మ(న్యూ ఢిల్లీ), రేఖా గుప్తా (షాలిమార్ బాగ్), విజేందర్ గుప్తా (రోహిణి), సతీష్ ఉపాధ్యాయ్ (మాల్వియా నగర్), ఆశిష్ సూద్ (జనక్‌పురి), పవన్ శర్మ (ఉత్తమ్ నగర్), అజయ్ మహావార్ (ఘోండా) ఉన్నారు. ఏడాది ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగరవేసిన సంగతి తెలిసిందే. దాదాపు 27 ఏళ్ల తర్వాత కమలం పార్టీ అక్కడ అధికారంలోకి రానుంది. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ కైవలం చేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురు కీలక నేతలు ఓటమి పాలయ్యారు. కాగా, ప్రస్తుతం ఢిల్లీ సీఎం ఎవరనే విషయం ఉత్కంఠ కొనసాగుతోంది

## కొత్త సీఈసీగా జ్ఞానేశ్‌కుమార్

**- ప్రధాని మోదీ, రాహుల్‌గాంధీ, అమిత్‌షాతోకూడిన ఉన్నతస్థాయి కమిటీ ఎంపిక.. రాష్ట్రపతికి సిఫారసు**

**- నూతన చట్టం ప్రకారం తొలి సీఈసీ నియామకమిదే**



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** ప్రస్తుతం ఎన్నికల కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న జ్ఞానేశ్‌కుమార్.. భారతదేశ 26వ ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ)గా నియమితులయ్యారు. ఆయన స్థానంలో ఎన్నికల కమిషనర్‌గా.. ప్రస్తుతం హరియాణా సీఎసగా విధులు నిర్వర్తిస్తున్న వివేక్ జోషి (1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి) నియమితులయ్యారు. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీకాలం మంగళవారం ముగియనున్న నేపథ్యంలో.. తదుపరి సీఈసీని ఎంపిక చేసేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ సోమవారం భేటీ అయింది. ప్రధానమంత్రి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా హాజరయ్యారు. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ నేతృత్వంలోని సెర్చ్‌కమిటీ ప్రతిపాదించిన ఐదుగురు అభ్యర్థుల జాబితా నుంచి జ్ఞానేశ్‌కుమార్‌ను సీఈసీగా వారు ఎంపిక చేసి తమ నిర్ణయాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సిఫారసు చేసినట్టు కేంద్ర న్యాయశాఖ వెల్లడించింది. కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన జ్ఞానేశ్‌కుమార్ (61) గతంలో పలు కీలక శాఖల్లో సేవలందించారు. ఆర్టికల్ 370ని నిర్వీర్యం చేసే బిల్లు రూపకల్పనలో కీలకపాత్ర పోషించారు. అయోధ్యలో రామమందిరం కేసుకు సంబంధించిన పత్రాల వ్యవహారాన్ని.. హెూం శాఖలో అదనపు కార్యదర్శిగా ఆయనే పర్యవేక్షించారు.'శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్' ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ, కేంద్ర సహకార శాఖల కార్యదర్శిగా పనిచేశారు. గత ఏడాది జనవరిలో ఆయన రిటైర్ అయ్యారు. సీఈసీ పదవిలో 2029 జనవరి 26 దాకా ఆయన కొనసాగనున్నారు. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి.. 'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అండ్ అదర్ ఎలక్షన్ కమిషనర్స్ (అప్పాయింట్‌మెంట్ కండిషన్స్ ఆఫ్ సర్వీస్ అండ్ టర్మ్ ఆఫ్ ఆఫీస)చట్టం-2023' పేరుతో రూపొందించిన కొత్త చట్టం ప్రకారం సీఈసీ నియామకం ఇదే మొదటి సారి కావడం విశేషం.

**కాంగ్రెస్ అభ్యంతరం..**

పాత విధానం ప్రకారం.. ఎన్నికల కమిషనర్ల ఎంపిక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి కూడా సభ్యుడిగా ఉండేవారు. అయితే, 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టంలో.. భారత ప్రధాన న్యాయమూర్తికి బదులు కేంద్ర మంత్రివర్గం నామినేట్ చేసే మంత్రికి స్థానం కల్పించింది (దాని ప్రకారమే ఇప్పుడు కేంద్ర మంత్రివర్గం తరపున కేంద్రమంత్రి అమిత్ షా ఉన్నత స్థాయి కమిటీలో సభ్యుడిగా హాజరయ్యారు). దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిపై తీర్పు వచ్చే దాకా కొత్త చట్టం ప్రకారం నూతన సీఈసీ నియామకాన్ని వాయిదా వేయాలని కాంగ్రెస్ అభ్యంతరం తెలిపింది. ఉన్నతస్థాయి కమిటీ సమావేశానికి హాజరైన రాహుల్‌గాంధీ సైతం.. అసలు ఈ భేటీనే జరిపి ఉండకూడదంటూ తన అసమ్మతిని లిఖిత పూర్వకంగా తెలిపారు. ఆ పిటిషన్లపై సుప్రీంలో బుధవారమే విచారణ జరగనున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుచేశారు.

## చైనాను శత్రుదేశంగా చూడరాదన్న శామ్ పిట్రోడా

**- శామ్ వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం**

**- బిజెపి నుంచి విమర్శల పరంపర - కాంగ్రెస్‌కు సంబంధం లేదన్న జైరామ్ రమేశ**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17:** చైనా మనకు శత్రువు కాదు' అన్న పార్టీ సీనియర్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యతో తమకు సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. పిట్రోడా అభిప్రాయాలు పార్టీ వైఖరిని ప్రతిబింబించవని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. తొలి నుంచి చైనాతో భారత్ అనుసరిస్తున్న వైఖరి ఇరు దేశాల మధ్య శత్రుత్వం పెంచుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా తెలిపారు. చైనాను భారత్ శత్రువుగా చూడవద్దని పేర్కొన్నారు. సోమవారం శామ్ మీడియాతో మాట్లాడారు. ఆ దేశం నుంచి వచ్చే ముప్పు ఊహకు అందని విధంగా ఉంటుందని హెచ్చరించారు. చైనాను గుర్తించడంతో పాటు గౌరవించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఇప్పటి నుంచి భారత్ తన వైఖరి మార్చుకొని చైనాను శత్రువులా చూడాటం మానుకోవాలని శామ్ సలహా ఇచ్చారు.'చైనాపై శామ్ పిట్రోడా వ్యక్తం చేసినట్లుగా పేర్కొంటున్న అభిప్రాయాలు కచ్చితంగా భారత జాతీయ కాంగ్రెస్‌వి కావు. చైనా మన అతిపెద్ద విదేశాంగ విధానం, బాహ్య భద్రత, ఆర్థికపరమైన సవాల్‌గా కొనసాగుతుంది' అని రమేష్ తన పోస్ట్‌లో స్పష్టం చేశారు. పిట్రోడా తరచు చేసే వ్యాఖ్యలు ఆ పార్టీని వివాదాల్లోకి నెడుతుంటాయి. భారత్ దృక్పథం మారవలసిన అవసరం ఉందని, చైనాను శత్రువుగా భావించడాన్ని న్యూఢిల్లీ నిలిపివేయాలని పిట్రోడా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సూచించారు. చైనా మొదటి నుంచి శత్రువు అనే భావనను మార్చుకోవలసిన అవసరం ఉందని అనుకుంటున్నాను. అది కేవలం చైనాకు కాదు, కానీ ప్రతి ఒక్కరికీ/ చైనా నుంచి ఏమి ముప్పు ఉందో నాకు తెలియదు. యుఎస్‌కు ఒక శత్రువును నిర్వచించే అలవాటు ఉన్న కారణంగా ఈ అంశాన్ని అతి చేశారని భావిస్తున్నాను' అని పిట్రోడా 'ఐఎఎన్ఎస్' వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. దేశ భిన్నత్వంపై పిట్రోడా గతంలో చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున వివాదాస్పదం అయిన నేపథ్యంలో ఆయనను నిరుడు ఒక నెలపైగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఒసి) చైర్మన్ పదవి నుంచి తొలగించిన విషయం విదితమే.ఆ వ్యాఖ్యలు జాతి వివక్ష, వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. తన వ్యాఖ్యల నేపథ్యాన్ని, బిజెపి తన వ్యాఖ్యలను దురుద్దేశంతో తప్పుగా అన్వయించిందని ఆరోపించిన తరువాత పిట్రోడాను ఐఒసి చైర్మన్‌గా నిరుడు జూన్‌లో తిరిగి నియమించారు. ఆ సమయంలో తాను భవిష్యత్తులో ఎటువంటి వివాదానికీ తావు ఇవ్వబోనని పిట్రోడా 'హామీ ఇచ్చారు' అని జైరామ్ రమేష్ తెలిపారు, అయితే, పిట్రోడా ఆ మాటలను నిర్ద్వంద్వంగా ఖండించారు. అదిరమేష్ వ్యక్తిగత అభిప్రాయమని పిట్రోడా అన్నారు. కాగా, పిట్రోడా వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఆక్షేపించింది. పిట్రోడా వ్యాఖ్యలు చైనాకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు చేసే ప్రకటనలకు అనుగుణంగా ఉన్నాయని బిజెపి అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది విలేకరుల గోష్ఠిలో ఆరోపించారు. పిట్రోడా అభిప్రాయాలు కాంగ్రెస్ మనస్తత్వానికి ప్రతీక అని త్రివేది అన్నారు.

## కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి17:** కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహెూన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

## కుటుంబ కలహాలతో నిండుప్రాణం బలి


**భార్య, పిల్లలను చూడటానికి వెళ్తే...**

**నిప్పటించిన అత్తారింటివారు**

**చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**

**కొత్తగూడెం,ఫిబ్రవరి17:**
కుటుంబ కలహాలు నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. దంపతుల మధ్య కలహాలు రావడంతో భార్య అలిగి పుట్టింటికి వెళ్లింది. తర్వాత భర్త.. అత్తగారింటికి వెళ్లి భార్య పిల్లలను చూద్దామనుకుంటే.. అత్తింటి వారు అతడిని అడ్డుకున్నారు. అంతేనా.. ఇంటి అల్లుడన్న విషయం మరచి అతడిపై అత్తామామ, బామ్మర్దులు ఏకంగా పెట్రోల్ పోసి నిప్పంటించి, ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఒళ్లంతా మంటలు రేగడంతో అతడు సమీపంలోని నీటి తొట్టిలో పడిపోయాడు. ఇరుగు పొరుగు గమనించి ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఈ దారుణ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం రామచంద్రునిపేటకు చెందిన ఎజ్జు వెంకటేశ్వర్లు, అనురాధ దంపతుల కుమార్తె కావ్య. ఆమెను మూడేండ్ల క్రితం పాల్వంచ మండలం దంతలబోరు గ్రామానికి చెందిన బల్లెం గౌతమ్ (24) ప్రేమ వివాహం చేసుకున్నాడు. గౌతమ్ ఎలక్ట్రిషన్ పనిచేస్తూ సుజాతనగర్‌లో నివాసం కాపురం పెట్టి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వారికి ఇద్దరు ఆడ పిల్లలు. అయితే 5 నెలల క్రితం భార్యాభర్తలు గొడవ పడటంతో కావ్య అలిగి పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో ఫిబ్రవరి 2న రాత్రి భార్యా పిల్లలను చూసేందుకు గౌతమ్ అత్తింటికి వెళ్లాడు. అయితే అల్లుడు గౌతమ్‌ను అత్త మామ, బామ్మర్దులు ఇంట్లోనికి అనుమతించలేదు. దీంతో వారి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారు గౌతమ్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించి ఇంట్లోకెళ్లి తలుపులు వేసుకున్నారు. మంటలకు తాళలేక గౌతమ్ కేకలు వేస్తూ పక్కనే ఉన్న నీటితొట్టిలో పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని అతడిని ఇరుగు పొరుగు ఖమ్మం హాస్పిటల్‌కి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు అక్కడ నుంచి వరంగల్ ఎంజీఎంకి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ గౌతమ్ మృతి చెందాడు.

# చిన్ననాటి జ్ఞాపకాలు మరువలేనివి..



**తొలి సమయం వరంగల్ ఫిబ్రవరి 17:**
చిన్ననాటి దోస్తులు 23 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు హత్తుకొని అలాయి బలాయి చేశారు. ఆప్యాయంగా పలకరించుకొని, సెల్ఫీలు దిగుతూ బాల్య మిత్రులతో మళ్ళీ చిన్న పిల్లలుగా మారి అల్లరల్లరి చేశారు .చిన్నప్పుడు విధ్యా బుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి వారిని శాలువా,మోమెంటోలతో ఘనంగా సత్కరించారు. సోమవారం వరంగల్ నగరంలోని మట్టేవాడ ఆంధ్ర విధ్యాభి వర్ధిని (ఏ వి వి) ఉన్నత పాఠశాల 2001 - 2002 లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి చదువులు నేర్పిన గురువులను ముఖ్య అతిథులుగా పిలిచుకున్నారు. ముందుగా చదువుకొనలేని ఎంతో మంది పేధల కోసం ఉచిత విద్యను అందించే ఆలోనతో పాఠశాలను నెలకొల్పిన మహనీయులు ఆచార్య చందా కాంతయ్య శ్రేష్టి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవలే కాలంచేసిన ఉపాధ్యాయురాలు బాలాదేవి ఆత్మ శాంతి కై నిమిషం మౌనం పాటించిన అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి గురువులు మాట్లాడుతు .. క్రమశిక్షణతో చదువుకున్న మీరు మంచి ఉద్యోగాల్లో స్థిరపడి, ఆర్థికంగా నిలదొక్కుకుని, ఉన్నత స్థానాలకు ఎదగడం చూస్తుంటే చాలా ఆనందంగా ఉందనీ, మిమ్మల్ని చూస్తుంటే మాకూ గత స్మృతులు గుర్తొస్తున్నాయి అనీ మేము విద్యాబుద్ధులు నేర్పిన విధ్యార్థులు ఈ రోజు ఇలా ఉన్నత స్థానాల్లో స్థిరపడటం చూసినప్పుడే మాకు ఎంతో ఆనందంగా ఉంటుందని అన్నారు. మీ అందరికీ మా ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాలల శాశ్వతకాల సభ్యులు చందా శ్రీకాంత్, ఉపాధ్యాయినీ ఉపాద్యాయులు జగన్మోహన్ శర్మ, రాజేశ్వరి, వాసుదేవులు, ఫిలిప్ లాజరస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, సంధ్యారాణి, పూర్వ విద్యార్థులు సంగీత , పాల అనిత, రమ, జ్యోతి, బీబీ తాహెరా, శిరీన్, ధనలక్ష్మి, స్వప్న, మానస, సరిత, లావణ్య, హేమ, రాకేష్ సింగ్, రాగం రాజు, కిరణ్ అంకతి శ్రవణ్, సుమన్, పసునూరి అజయ్, రవీందర్, తాత సురేష్, లింగబత్తుల రఘునాథ్, కోడి అజయ్, చక్రు, రాజేందర్ యుగంధర్, రంజిత్, రాంలాల్, పెరుగు రాజేష్, సట్ల సాంబశివుడు, బాలకృష్ణ, పవన్, పూర్ణచందర్, శంకర్ ల తో పాటు 62 మంది పూర్వ విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు**



**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 17**
దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో నేడు కెసిఆర్ జన్మదినం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు కేక్ కటింగ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ. కెసిఆర్ రాజకీయ చానిక్యుడు.అలుపెరుగని పోరాటయోదుడు..తెలంగాణ రాష్ట్ర ఉద్యమ శిఖరం, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, అపర భగీరధుడు, రైతు బాంధవుడు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన మహా నాయకుడు అని ఆయన అన్నారు ,ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓల్లాద్రి మల్లారెడ్డి, బారాస పార్టీ మండల యువజన అధ్యక్షుడు వీరబోయిన కిషోర్ ,బారాస పార్టీ మండల ఉపాధ్యక్షుడు అంకం సోమేశ్వర్, బారాస నాయకులు బాధ నరసయ్య వెంకన్న, యాకయ్య, శేఖర్ ,నరేష్ ,కృష్ణ, యుగంధర్, భద్రయ్య, సత్తయ్య, తదితరులు. గలరు.

## పెద్దవంగర మండల ప్రజలకు 108 నూతన అంబులెన్స్ : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం తరువాత ఫిబ్రవరి 17**




పెదవగరం మండలంలో 108 సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ.ఈ అంబులెన్స్ సౌకర్యం మండలంలో అత్యవసర వైద్య సేవలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇన్‌చార్జ్ మంత్రి వర్యులు పొంగులేటి, మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనరసింహ సహకారంతో ఈ అంబులెన్స్‌ను అందించగలిగామని, ఇది ప్రజలకు సమయానుకూల వైద్య సేవలను అందించేందుకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ క్రమంలో, మండలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని, ప్రజల ఆరోగ్య భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.

## కుల సంఘాలకు హైకోర్టు షాక్

**ఆయా భూముల్లో నిర్మాణాలకు బ్రేక్**

**మద్యంతర ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం**

**హైదరాబాద్,ఫిబ్రవరి17:** కెసిఆర్ హయాంలో వివిధ కులసంఘాలకు కేటాయించిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలో కమ్మ, వెలమ, విశ్వబలిజ కాపు సంఘాలకు కేటాయించిన భూముల్లో ఇకపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవేళ ఇప్పటికే నిర్మాణాలు చేపట్టి ఉన్నట్లయితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని గతంలోనే ఉత్తర్వులున్నాయనీ.. వీటితోపాటు ఇకపై ఎలాంటి నిర్మాణాలు, చేపట్టరాదని వెలమ, కమ్మ, విశ్వబలిజ కాపు సంఘాలకు ఆదేశాలు జారీ చేసింది.

## బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌కు 71వ జన్మదిన శుభాకాంక్షలు



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 17**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు తొర్రూర్ మండల%శీ% మరియు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాటి మీద దేవాలయంలో ప్రత్యేక పూజలు, ప్రత్యేక అర్చనలు చేయించి అనంతరం గ్రీన్ ఇండియా చాలెంజ్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ వేల్పుకొండ రాంబాబు, తొర్రూరు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మొక్కలు నాటి అనంతరం కేక్ కట్ చేసి తెలంగాణ జాతిపిత కెసిఆర్ గారి పుట్టిన రోజు సంబరాలు ఘనంగా పార్టీ నాయకులు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ పోనోగొటి సోమేశ్వర్ రావు, మాజీ %గ్రూజ% మంగలపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిన్న అంజయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ప్రదీప్ రెడ్డి, మండల పార్టీ కార్యదర్శి నలమాస ప్రమోద్ పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎస్కే అంకుస్, ఎన్నమనేని శ్రీనివాస్ రావు, శ్యామకూరి ఐలయ్య, కాలు నాయక్, కర్నే నాగరాజు, గుగులోతు శంకర్, రాయిసెట్టి వెంకన్న, లెగల వెంకట్ రెడ్డి, మయూరి వెంకన్న, పెర్ల జంప, తుర్పటి రవి, విరారెడ్డి, దామోదర్ రెడ్డి, లింగన్న, రమేష్, స్వామి, ఉప్పల్య, పూలమ్మ, రాములు, రాజమౌళి, కొండ వెంకన్న, టీకు నాయక్ బాలు నాయక్, ఆశయ్య , రాజు,నాయకులు మురళీ, యాకు, మల్లేష్, రంజిత్, రాంబాబు, శ్రీను సోమలింగం, సోమయ్య, భిక్షపతి, లింగన్న యాదవ్, సంపత్, కవర్ల శ్రీను, అరుణ్, యాకయ్య ,అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు , యూత్ నాయకులు, పాల్గొన్నారు.

## పెద్దగట్టు లింగమంతుల స్వామిని దర్శించుకున్న డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్



**తొలి సమయం దంతాలపల్లి మండలం ఫిబ్రవరి 17**
డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ యాదవుల ఆరాధ్య దైవం సూర్యాపేట జిల్లా పెద్దగట్టు లింగమంతుల స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర ఈ జాతర 16వ శతాబ్దం నుండి నడుస్తున్నట్టు చరిత్ర చెప్తుంది అని అన్నారు. రాష్ట్ర ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ పాల్గొన్నారు.

## వీరరాఘవరెడ్డికి మూడు రోజుల పోలీస్ కస్టడీ

హైదరాబాద్,ఫిబ్రవరి17: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్‌పై దాడి కేసులో నిందితుడు వీరరాఘవరెడ్డికి కోర్టు మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. వారం రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని రాజేంద్రనగర్ కోర్టులోపోలీసులు పిటిషన్ వేయగా.. రేపట్నుంచి మూడు రోజుల పాటు కస్టడీకి అనుమతించింది.

## శివాలయానికి వెండి మకర తోరణం ప్రధానం చేసిన మాజీ మంత్రి వనమా

**ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన పూజారులు**



**తొలిసమయం, కొత్తగూడెం ఫిబ్రవరి 17:** మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు దంపతులు సోమవారం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలోని శివాలయానికి వెండి మకర తోరణం ప్రధానం చేశారు. ఆలయానికి వచ్చిన వనమా దంపతులకు పెద్దమ్మ తల్లి ఆలయ పూజారులు మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ ముల్లోకాలకు అధిపతిగా ఉన్న శివుని ఆలయాన్ని పాల్వంచలోని జగన్నాధపురం లో గల పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయటం హర్షిణీయమన్నారు. శివపార్వతులకు వనమా ఆయన సతీమణి పద్మావతి లు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నర్సంపేట కేంద్రంగా విచ్చలవిడిగా రేషన్ దందా..

**అక్రమంగా నిల్వచేసిన వంద క్వింటాళ్ల పిడీయస్ బియ్యాన్ని పట్టివేత**

**ఒకరిపై కేసు నమోదు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు**



**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 17:**
వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో విచ్చలవిడిగా ప్రజా పంపిణీ బియ్యం పక్కదారి పడుతున్నాయని, రేషన్ డీలర్ల దగ్గర నుండి పిడిఎస్ బియ్యం దందా చేసే వారే నేరుగా కొనుగోలు చేస్తున్నారని, సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సోమవారం చెన్నారావుపేట మండలం పాతమగ్దంపురం గ్రామానికి చెందిన ననుమాస పవన్ కుమార్ ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యం ఉన్నాయని నమ్మదగ్గ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 100 క్వింటాళ్ల పిడియోస్ బియ్యాన్ని పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు. సుమారు వాటి విలువ రెండు లక్షల 50 వేలు విలువ చేస్తుందని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే ఎవరినైనా వదిలిపెట్టకుండా చట్టరీత్య చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## బారాస దొనకొండ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు



**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 17**
ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు కోడి లింగయ్య బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చాణిక్యుడు రాష్ట్ర సాధకుడు రైతుల బాంధవుడు అని కొనియాడారు ఆడపిల్లకు మేనమామగా పెద్ద మనుషులకు పెద్ద కొడుకుగా ఎన్నడూ లేని సంక్షేమ పథకాలు పెట్టిన మహానీయుడు అని అన్నాడు. ఈ సం ఈ కార్యక్రమంలో పొన్నం ఏకన్నా చొప్పరి రాజు బోయిని బిక్షం ఉప్పుల నరసింహ చారి చెప్పరి ఉప్పలయ్య బొమ్మగాని లింగయ్య పొన్నం సాలయ్య బోయిని బిక్షం కోడి సైదులు వీరబోయిన మల్లయ్య బోయిని యాదగిరి ఉప్పుల వెంకటాచారి బోయిని లక్ష్మయ్య కోడి వెంకన్న గంధసిరి శ్రీను కొంపెల్లి మల్సూరు వీరబోయిన వెంకటమల్లు బోయిన బిక్షం కోడి రామచంద్రు చొప్పరి మల్లయ్య జటంగి లింగయ్య బోయిని సతీషు నారాయణ ఉప్పలయ్య జటంగి అవిలయ్య ఆవుల అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు

**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 17**



తోరూర్ మండలంలోని కంటాయి పాలెం గ్రామంలో ఈరోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు . కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి జన్మదిన సందర్భంగా నేడు తొర్రూరు మండలం కంటాయపాలెం గ్రామంలో కెసిఆర్ జన్మదిన సందర్భంగా టపాసులు పేల్చి , కేక్ కట్ చేసి అరటిపండ్ల పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో తొర్రూరు మండల మాజీ జెడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ ఈనెపల్లి శ్రీనివాస్ ,గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్



**తొలిసమయం, ఇల్లందు. ఫిబ్రవరి. 17 :**
సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామానికి చెందిన రెడ్డి బోయిన తిరుపతిరావు – మల్లిక ల కూతురు శ్రీహారిక – సతీష్ యాదవ్ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన యాదవులు జిల్లాలో యాదవ సంఘాల గ్రూపుల రకాలు గురించి చర్చించగా అఖిల భారత యాదవ మహాసభ 1924లో యాదవ మేధావులతో, స్వాతంత్రం రాకముందే ఏ సంఘాలు పుట్టకముందే కేవలం అఖిల భారత యాదవ మహాసభ ఒక్కటే స్థాపించబడిందని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎక్కడ చూసినా విస్తరించిందని, అఖిల భారత యాదవ మహాసభ జండా క్రింద ఈనాడు ఉత్తర భారత దేశంలో ప్రభంజనం సృష్టిస్తున్నాయని, భారతదేశాన్ని ప్రభావితం చేస్తున్నాయని, మంత్రులు ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులుగా పని చేశారని, అయితే ఈనాడు కొంతమంది స్వార్థం కోసం కొత్త సంఘాలు పెట్టుకుంటున్నారని, ఒకప్పుడు వాళ్లు కూడా అఖిల భారత యాదవ మహాసభ జెండా కిందనే తిరిగారని, ఏదో ఒక రోజు మళ్ళీ ఆ జెండా కిందికే రావాల్సిన అవసరం ఉంటుందని నాయకులు వ్యాఖ్యానించారు. అఖిల భారత యాదవ మహాసభను అవహేళన చేయాలని ప్రయత్నిస్తే దానికి తగిన మూల్యం కూడా చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు బండారు ప్రభాకర్, పుట్ట ఉపేందర్, దేగల ఉపేందర్ మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వర్లు దాసరి లింగమల్లు, మారబోయిన రాము యాదవ్, మద్దె బోయిన రమేష్ మరియు ఇతర యాదవ సంఘం నాయకులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రికి ఆలయాలలో అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**తొలి సమయం హన్మకొండ ఫిబ్రవరి17:**
హనుమకొండ: మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 26వ తేదీన మహా శివరాత్రి ఉత్సవాలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ దేవాలయాలైన హనుమకొండ లోని శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం తో పాటు మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయాలలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మహాశివరాత్రి నేపథ్యంలో ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని, విద్యుత్తు సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, అదేవిధంగా మహిళా భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఎక్కువ గనుక మహిళా పోలీస్ సిబ్బంది ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆలయాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఆలయాలలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటల పాటు పారిశుద్ధ్య నిర్వహణ చేయాలని, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల సంబంధించిన పోస్టర్లను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులతో పాటు వేయి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, ఇతర వేద పండితులు పాల్గొన్నారు.

# ఇల్లందు సింగరేణి జెకె 5 ఓసి డిబ్లాక్ నుండి బాడీ లారీలకు బొగ్గు లోడింగ్ ప్రారంభించిన, ఓసి మేనేజర్

## సంవత్సరం కాలంగా బొగ్గు లోడింగ్ లేకపోవడంతో వలసబోయిన కార్మికులు



**తొలిసమయం, ఇల్లందు ఫిబ్రవరి, 17.**
ఇల్లందు సింగరేణి, జెకె పై ఓసి డి బ్లాక్, వేబ్రిడ్జి, నుండి బాడీ లారీలు,బొగ్గు లోడింగ్,లేక సంవత్సరాల కాలంగా. ఈలోడింగ్ మీద ఆధారపడి జీవించే 600 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కోల్ ట్రాన్స్పోర్ట్, అధ్యక్షులు వరద రామచంద్రయ్య, లారీ ఓనర్స్ అధ్యక్షులు,షేక్ మౌలానా, షేక్ యాకుబ్ షావలి బొగ్గు లోడింగ్ అన్లోడింగ్, యూనియన్, రాష్ట్ర అధ్యక్షులు, అన్నారు, ఎట్టకేలకు ఈబాడీ లారీ లకు బొగ్గు లోడింగ్,కొరకు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి నజీర్ హైమద్, టియుసిఐ, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పలుమార్లు జిఎం గారికి లోడింగ్ ప్రారంభించాలని విన్నవించినప్పటికీ, ఎమ్మెల్యే గారి చొరవతో బాడీ లారీలకు బొగ్గు 50 వేల టన్నులు యాక్షన్ లో పెట్టారని వారన్నారు. ఈ యాక్షన్ లో 8,000 టన్నుల వరకు బొగ్గును,ఇల్లందు నుండి లోడింగ్ ప్రారంభించేందుకు యాక్షన్ లో తీసుకున్నారని తెలియజేశారు. ఈరోజు సెకండ్ షిఫ్ట్ లో బాడీ లారీ లోడుకు పెట్టి, ఓసి మేనేజర్ పూర్ణచంద్రరావు గారు, కోల్ బ్రాంచ్ ఇంచార్జి రాందాస్ గారు. వేబ్రిడ్జి, క్లర్కు రాంబాబు, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బాడీ లారీ బొగ్గు డిస్పాచ్ లో సింగరేణికి సహకరించాలని సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకొని ఇబ్బందులు లేకుండా ట్రాన్స్పోర్టు కొనసాగే విధంగా చూడాలని వారు కోరారు. లారీలు స్టార్ట్ కావడంతో గుమస్తాలు ముఠా కార్మికులు ఓనర్లు ట్రాన్స్పోర్టర్లు చాలా ఆనందాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, లారి ఓనర్ కార్యదర్శి జెమినీ వెంకటేష్ నల్ల శీను పాయం వెంకన్న ఆనాటి లక్ష్మయ్య మూర్తి, నాగేశ్వరరావు ప్రవీణ్, నారాయణ మోజెస్ వెంకన్న నెల్లి కొమురయ్య కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలి

**తొలి సమయం హన్మకొండ ఫిబ్రవరి 17:**
హనుమకొండ: ఎలాంటి చెడు అలవాట్లకు లోను కాకుండా విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సమ్మిళిత విద్య సమన్వయకర్త సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశాల మేరకు డీఈవో వాసంతి సూచనతో జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ లోని ఏకశిలా కాన్సెప్ట్ హైస్కూల్ లో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి పాఠశాల విద్యార్థులతో కూడిన ప్రహరి క్లబ్ ను ఏర్పాటు చేశారు. ప్రహరీ క్లబ్ లో పాఠశాలకు చెందిన 6 నుండి పదో తరగతి వరకు విద్యార్థులతో కూడిన విద్యార్థుల బృందంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎవరూ కూడా మత్తు పదార్థాలతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. మత్తు పదార్థాలతో



అనేక దుష్ఫలితాలు కలుగుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాలు విక్రయించిన, సేవించినా ఆ సమాచారాన్ని ప్రహరీ క్లబ్ విద్యార్థులకు, సంబంధిత ఉపాధ్యాయులకు సమాచారం అందించినట్లయితే సంబంధిత గ్రామ పోలీస్ అధికారికి తెలియజేస్తారన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. శారీరక మానసిక వికాసానికి దోహదపడే క్రీడలను బాల్య దశ నుంచే అలవర్చుకుంటే జీవితం ఆనందమయంగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల చేత డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య రవికుమార్ విద్యార్థులలో ప్రేరణ కల్పించే విధంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియా సౌత్ జోన్ ఆర్చరిలో మెరిసిన ఆర్చరి అశ్విత్ దొర, లోహిత్ సిరి

**భద్రాద్రి కొత్తగూడెం తొలి సమయం డెస్క్ ఫిబ్రవరి16:**





కర్ణాటక బెంగుళూరు లో జరిగిన ఏన్ టీ పి సి కె లో ఇండియన్ సౌత్ జోన్ ఆర్చరి ఓపెన్ టోర్న మెంట్‌లో కొమరం అశ్విత్ దొర రికర్వ్ ఆర్చరి మెన్ క్యాటగిరిలో సిల్వర్ మెడల్ సాధించారు అదేవిదంగా లోహిత్ సిరి బ్రాంజ్ మెడల్ సాధించి, భద్రాద్రి కొత్త గూడెం సత్తా చాటారు, ఖమ్మం డిస్ట్రిక్ట్ మరియు భద్రాద్రి కొత్తగూడెం డిస్టిక్ అసోసియేషన్ తరపున, ఉమ్మడి ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్చరి అసోసియేషన్ సెక్రటరీ పుట్ట శంకరయ్య అభినందనలు తెలిపారు

## స్వయంవర సెట్స్ షో రూమ్ వేడుకలు



**తొలి సమయం వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 17**
గ్రేటర్ వరంగల్ నగరంలో స్వయం వర సెట్ షో రూమ్ నెకోల్పి సుమారు పది వసంతాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా ఘనంగా పది సంవత్సరాల సెలబ్రేషన్ యాజమాన్యం జరుపుకోన్న సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మాట్లాడుతూ వరంగల్ నగర ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించిన స్వయంవర యాజమా న్యానికి శుభాకాంక్షలు తెలిపారు ... గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరికి స్వీట్ తినిపిస్తున్న మూర్తి. మరియు ఈ వేడుకలలో కాసం ఓం నమశ్శివాయ, కాసం శివ, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే సతీమణి లక్ష్మి



**తొలిసమయం, ఇల్లందు. ఫిబ్రవరి, 17 :**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని ఈరోజు ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే, కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాసరావు, మండలరాము,బోళ్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**తొలి సమయం హన్మకొండ ఫిబ్రవరి 17:**
హనుమకొండ: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమ కొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వై. వి. గణేష్ వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 70 వినతుల ను ప్రజలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో శ్రీను, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దేశానికి రోల్ మోడల్‌గా తెలంగాణలో పాలన

**- ఏడాదిలో 57వేల ఉద్యోగ నియామకాలు చేశాం - యువతలో నైపుణ్యం పెంపుకు స్కిల్ యునివర్సిటీ**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి - రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు**



**పెద్దపల్లి, ఫిబ్రవరి 17**

దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి రామగుండం మంథని నియోజక వర్గాల్లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో 57 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ కే దక్కిందన్నారు. నిరుద్యోగ, యువతకు నైపుణ్యం పెంచేందుకు హైదారాబాద్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 317 జీఓను వెసులుబాటును బట్టి ఉపాధ్యాయులకు సొంత జిల్లాల్లో పని చేసే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పారదర్శకంగా చేపట్టామని గుర్తు చేశారు. కులగణన దేశానికి దిక్సూచిగా నిలిచిందని, ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు మాట్లాడే తీరు సరిగా లేదని, చేతనైతే రాజ్యాంగ సవరణ ద్వారా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించితీరుతామని, అపోహలొద్దని హామీ ఇచ్చారు. ఈ నెల 27 జరిగే కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. సమావేశంలో విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మాక్కాన్ సింగ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**సిపీఐ (ఏం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**



**చర్ల, ఫిబ్రవరి 17**

మిర్చి రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సిపిఐ( ఎం) జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చర్ల మండల పరిధిలో గల గోదావరి తీర ప్రాంత మిర్చి తోటలను మండల జిల్లా కమిటీ సభ్యులతో కలసి ఆయన సందర్శించి నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ఎకరా మిర్చి పంట పండించడానికి అయ్యే ఖర్చు మిర్చి పంటలకు వచ్చే తెగుళ్లు ,పంట చేతికి వచ్చాక వచ్చే రాబడి ఎంత నష్టం వస్తుంది సవివరంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎకరం పంట పండించడానికి కౌలుకు గాను 50 నుంచి 70000 ఖర్చు కాగా మాల్చింగ్ పేపర్, పైపులు ,విత్తనాలు, దుక్కులు, వ్యవసాయ కూలీల వెలసి మూడు లక్షల వరకు ఖర్చు వస్తుందని రైతులు తనకు వివరించారని మిర్చి పంటను ఆశించి నల్లి కారణంగా దిగుబడి తగ్గడం తోపాటు మార్కెట్లో మిర్చి రేటు గణనీయంగా తగ్గిపోవడం వలన చిన్న కారు రైతులు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మరింత నష్టాల ఊబిలోకి వెళ్తున్నారని ఆయన తెలిపారు. ఆనంద కాలనీ కి చెందిన సుమారు 50 మంది కౌలు రైతులు ఎకరం రెండు ఎకరాల మిర్చి పంట సాగు చేయడం జరిగిందని, ప్రతి ఒక్క రి మిర్చి పంటకు నల్లి సోకడం వలన పూత, పిందె దశలోనే మిర్చి పంట తీవ్రంగా వైరస్ బారిన పడి నిరుపేద రైతులకు తేలుకోలేనంత నష్టం కలిగిందని ఆయన వాపోయారు. తెగుళ్లతో కూడిన మిర్చి పంటల వలన నష్టపోయిన ప్రతి రైతును తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తెగుళ్ల బారిన పడి పంట నష్టపోయిన రైతులకు రూపాయలు లక్ష నష్టపరిహారం వెంటనే అందించడం కోసం కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా హార్టికల్చర్ అధికారులను మండలానికి పంపించి మండల వ్యాప్తంగా సాగుబడి చేసిన పదివేల ఎకరాల మిర్చి పంటలను క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నల్లితో సతమతమవుతున్న రైతుల జాబితాను తయారుచేసి వెంటనే నష్టపరిహారం ఇవ్వడంతో పాటు వారు పండించిన క్వింటాల వెండు మిర్చికి రూపాయలు 25000 మద్దతు ధర లభించే విధంగా చర్యలు చేపట్టాలని మచ్చ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో జిల్లా కమిటీ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు పొడుపుకంటి సమ్మక్క ,దొడ్డి హరినాగ వర్మ, పామారు బాలాజీ భీమగోని నవీన్, రైతులు కోర్సం రాంబాబు, శ్యామల వెంకటేశ్వర్లు, సోయం ధనమ్మ, కొర్సా లక్ష్మి ,కొర్సా శ్రీను ,కారం ముత్తయ్య ,సోలం వెంకటలక్ష్మి రాములు గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ప్రతిపాదనలు పంపండి

**- సిడిపంపడా.టి కే శ్రీదేవి - కేంద్ర ప్రభుత్వ "పిఎం ఈ-బస్ సేవా పథకం" పై వీడియో కాన్ఫరెన్స్ - వరంగల్ నుండి పాల్గొన్న కమిషనర్**






**వరంగల్, ఫిబ్రవరి 17**

ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ప్రతిపాదనలు పంపాలని కమిషనర్ డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి డి ఏం ఏ) డా.టి కే శ్రీదేవి అన్నారు. సోమవారం హైదరాబాద్ సి డి ఏం ఏ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు, నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్ ద్వారా మాట్లాడారు. జిడబ్ల్యూ ఎంసీ నుండి బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి డి ఏం ఏ మాట్లాడుతూ భారత ప్రభుత్వం పిఎం ఈ-బస్ సేవా పథకం లో భాగం గా హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగర మైన వరంగల్ కు జనాభా ప్రాతిపాదికన 100 ఎలక్ట్రిక్ బస్సులను నిర్వహణ కోసం బల్దియా కు అందజేయనున్నదని, జీడబ్ల్యూ ఏం సి తో పాటు ఆర్ టీ సి, ఎన్ పి డి సి ఎల్, హన్మకొండ వరంగల్ జిల్లా లకు చెందిన రవాణా శాఖ అధికారులు సమన్వయం తో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని, ఇందుకోసం సూచించిన విభాగాలు సమన్వయం చేసుకుంటూ సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు రూపొందించి పంపాలని సి డి ఏం ఏ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బాలు నాయక్, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, వరంగల్ ఆర్టీవో శోభన్ బాబు, హనుమకొండ ఆర్టీఓ వేణుగోపాల్, బల్దియా ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, బల్దియా ఈ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో**

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 17**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు.అలాగే కార్మెల్ స్కూల్లో పండ్లు పంపిణీ చేసిన అనంతరం సొసైటీ ఆవరణలో చెట్లు నాటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కలగానే మిగిలిపోతున్న తరుణంలో టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి ఉద్యమ నాయకులుగా ముందుండి ప్రజాక్షేత్రంలో శాంతియుతంగా తెలంగాణ కోసం సంబంధ వర్గాల ప్రజలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకులు కెసిఆర్ అన్నారు. సాధించిన తెలంగాణను రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు చేపట్టి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు అని అన్నారు. మున్ముందు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నిండు నూరేళ్లు జీవించాలని హృదయపూర్వకంగా 71 వ జన్మదిన శుభాకాంక్షలు మండల పార్టీ పక్షాన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడ్డ శేషగిరి,రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి,మాజీ ఎంపీపీ మేకల స్వప్న,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్,రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్,బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యూత్ అధ్యక్షులు చెవుల తిరుపతి,పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుక



**చర్ల, ఫిబ్రవరి 17**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బంగారు తెలంగాణ నిర్మాత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు,పళ్ళు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు






**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 17**

సోమవారం నాడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వీరనారాయణపూర్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల కమలాకర్ రావు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి పిల్లలతో సంబరాలు చేసుకున్నారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగాగ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ,తెలంగాణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహానేత కేసీఆర్ ఆశయాలు సుసంపన్నం కావాలని మనసారా కోరుకుంటున్నామని ఆయన నేతృత్వంలో గడిచిన 10 ఏళ్లలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ, సంక్షేమాన్ని ప్రతి ఇంటికి అందించిన గొప్ప నాయకుడిగా కేసీఆర్ నిలిచారు. తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ నేతృత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జ్యువలరీ షాప్‌లో చోరీ

**చర్ల, ఫిబ్రవరి 17**






చర్ల మండలంలో ఆదివారం రాత్రి ఎమ్మార్వో ఆఫీస్ రోడ్ లో గల రెండు జ్యువలరీ షాపులలో చోరీకి దొంగలు ప్రయత్నం చేయటం జరిగింది .వివరాల్లోకి వెళితే మొదట దొంగలు ఎమ్మార్వో ఆఫీస్ రోడ్లో కల శ్రీ లక్ష్మీనరసింహ జ్యువెలరీ షాప్ కు వెళ్లి దొంగతనం కి ప్రయత్నించగా షట్టర్ ఓపెన్ కాకపోవటంతో పక్కనే ఉన్న భద్రాద్రిరామ రామా జ్యువెలరీ వర్క్ షాప్ షట్టర్ తాళాలు పగలగొట్టి లోపల ఉన్న వెండి బంగారు వస్తువులు ని దొంగతనం చేయడం జరిగింది .ప్రొద్దున్నే యధావిధిగా తమ షాపులు తెరవటానికి వచ్చిన యజమానులు తాళాలు పగలగొట్టి ఉన్న షాపులను చూసి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు దీంతో పోలీసులకి సమాచారం అందించగా ఘటన స్థలానికి చర్ల మండల పోలీసులు చేరుకున్నారు.బాధితుడు చారి అందిస్తున్న సమాచారం ప్రకారం భద్రాద్రి రామ జవెలరీ వర్క్ లోపల ఉన్న మూడు కేజీల వెండితో పాటు 50 గ్రాముల బంగారం చోరీకి గురి అయిందని దాని విలువ సుమారు 600000 గా ఉంటుందని పోలీస్ వారు పోయినటువంటి తమ సొమ్ముని తొందరగా రికవరీ చేసి తనని ఆదుకోవాలని కోరాడు. కొన్ని నెలల క్రితం ఇదేవిధంగా ఇంకొక జ్యువలరీ షాప్ లో దొంగతనం జరిగిందని అది ఇంకా దర్యాప్తు జరుగుతూనే ఉందని దానిలో కూడా ఎటువంటి రికవరీ జరగలేదని తెలియజేయడం జరిగింది.చర్ల మండల పోలీస్ లు కేసుని దర్యాప్తు చేస్తున్నారు తొందరలోనే దొంగలని పట్టుకుంటామని తెలియచేసారు.

# కెంటకీ వరదల్లో 8కి చేరిన మృతుల సంఖ్య

**జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ**

**న్యూయార్క్,ఫిబ్రవరి17:** అమెరికాలోని కెంటకీలో వచ్చిన మెరుపు వరదల్లో మృతుల సంఖ్య పెరిగి 8కి చేరింది. అక్కడి ఒబియాన్ నదికి సంరక్షణగా నిర్మించిన కట్ట తెగిపోవడంతో ఒక్కసారిగా సమీప ప్రాంతాలు జలమయం అయ్యాయని ఒబియాన్ కౌంటీ మేయర్ వెల్లడించారు. ఆ ప్రాంతంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారు. దీంతోపాటు ఆ ప్రాంతంలో విపత్తు సంభవించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. దీంతోపాటు ఫెడరల్ సహాయాన్ని కూడా ఆయన కేటాయించారు. జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం వచ్చిన వరద నుంచి వందల మందిని రక్షించినట్లు రాష్ట్ర గవర్నర్ ఆండీ బెషీర్ వెల్లడించారు. ఈ సంఖ్య 1,000 వరకు ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో చాలాచోట్ల రోడ్లు మునిగిపోయాయి. కెంటకీలోని రివర్ మెడికల్ సెంటర్ ప్రాంతానికి కూడా వరద నీరు చొచ్చుకు రావడంతో చాలామంది పేషెంట్లను ఇతర ప్రాంతాలకు తరలించారు. 39,000 ఇళ్లల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. బలమైన గాలులు వీస్తుండటంతో మరిన్ని ప్రాంతాల్లో కరెంటు నిలిచిపోవచ్చని భావిస్తున్నారు. ఇక అమెరికా ఉత్తర ప్రాంతంలో ప్రాణాలు తోడేసేంత చలి ఉంది. జార్జియా, ఫ్లోరిడాలకు టోర్నడో హెచ్చరికలు జారీ అయ్యాయి. అట్లాంటాలో చెట్టు విరిగి ఇంటిపై పడటంతో ఒక వ్యక్తి మరణించారు. ఆర్కిటిక్ నుంచి వీస్తున్న చలిగాలుల కారణంగా నార్త్, సౌత్ డకోటా, మిన్నెసోటలోని కొన్నిచోట్ల -45.6 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు ఉష్ణోగ్రత పడిపోయింది.

# తొక్కిసలాట ఘటనతో రైల్వేశాఖ అప్రమత్తం

**రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక హోల్డింగ్ జోన్స్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి17:** దేశ రాజధానిలోని న్యూదిల్లీ రైల్వేస్టేషన్‌లో గత శనివారం జరిగిన తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని తీవ్రంగా కలచివేసింది. కుంభమేళా కోసం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే ప్రయాణికులు పోటెత్తడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు వద్ద, ప్లాట్‌ఫాంపై గందరగోళంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. స్టేషన్లలో రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక హోల్డింగ్ జోన్స్‌ను ఏర్పాటుచేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా అత్యధిక ట్రాఫిక్ ఉండే 60 రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు శాశ్వత హోల్డింగ్ ప్రాంతాలను నిర్మించాలని కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం. అంతేగాక, రద్దీ నియంత్రణ, విపత్తు నిర్వహణ కోసం కృత్రిమ మేధను వినియోగించనున్నట్లు సదరు కథనాలు వెల్లడించాయి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101